# 14

# చిత్తవృత్తియందు నూతనపరచబడుట

## (4:17-32)

ఎఫెసీయులు, వారు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనవలసినవారై యున్నట్లయితే (4:1–3), వారు ఐక్యతగలవారై యుండుట ప్రాముఖ్యమైన విషయమై యుండింది (4:1–6, 13–16). ఇంకా, ప్రతి ఒక్క క్రైస్తవుడు వ్యక్తిగతముగా తన మనస్సు నూతనపరచబడినదని తానే అనుభవించాల్సి ఉండింది. 4:17–32లో, ఎలా సరైన దిశలో నడుచుకొనగలరో పౌలు వారికి నిర్దిష్టమైన ఆదేశముల నిచ్చాడు.

**"అంధకారములో నుంచి వెలుగులోనికి రావలెను" (4:17–19)**

**17కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని**
**ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. 18వారైతే అంధకారమైనమనస్సుగలవారై, తమహృదయ**
**కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి**
**వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు.**
**19వారు సిగ్గులేనివారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు**
**తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి.**

**వచనము 17.** పౌలు ప్రారంభంలోనే, ఆయన వారికప్పగింపనై యుండిన బాధ్యత వెనుక గల ప్రాముఖ్యతను, అత్యావశ్యకతను, మరియు అధికారమును నొక్కివక్కాణించాడు. **కాబట్టి ... ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను** 4:1–3లో ఇవ్వబడిన మందలింపును, తగినట్లుగా నడుచుకొనుట గూర్చిన విషయాన్ని సూచిస్తూ పౌలు దేవుని పక్షాన మాటలాడాడు మరియు రచించాడని చూపిస్తుంది. ఆయన తన సొంత ఆలోచనలను ఉపదేశిస్తున్నాడని ఆయన ఎవ్విధంగానూ అనుకొనలేదు; దేవుడే తన పరిశుద్ధాత్మ ద్వారా ఈ విషయాలన్నింటిని ఆయనకు బయలుపరచుచున్నాడనే విశ్వసించాడు (1 కొరింథీయులకు 2:10). "సాక్ష్యమిచ్చుచున్నాను" అను అర్థమిచ్చుచున్న పదము (*marturomai*), ఒక సాక్షిని పిలుచుచున్న అభిప్రాయమును కలిగియున్నది; తానిచ్చుచుండిన ఆదేశములకు పౌలు ప్రభువును తన సాక్షిగా పిలుచుచుండెను. ఆయన "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ... **ఆత్మ** నేర్పు మాటలతో" మాటలాడుచుండెనని ఆయన ఘోషించాడు (1 కొరింథీయులకు 2:13). ఆత్మ సంబంధమైనవారు తన రచనలను "ప్రభువు వలన పొందిన ఆజ్ఞగా" గుర్తిస్తారని పౌలు సెలవిచ్చాడు. నిజానికి, పౌలు, "... నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువు యొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొనవలెనని" చెప్పుచుండెను (1 కొరింథీయులకు 14:37).

పౌలు ఎఫెసీయులకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు: **అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదు.** "నడుచుకొనుట" (*peripateō*) 2:2 మరియు 4:3లో

ప్రయోగింపబడిన అదే పదమై యున్నది. "అన్యజనులు" అను పదము, ఎఫెసీ క్రైస్తవుల జీవితములకు తారతమ్యములో దైవభక్తిలేని విధంగా నడుచుకొనువారిని లేక అట్టి జీవిత విధానాన్ని సూచిస్తుంది. క్రీస్తునందు విశ్వసించుచున్నవారు, వారు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనవలసినవారై యున్నట్లయితే, వారి సామాజిక జీవితమునకు పూర్తిగా భిన్నమైనదైయున్న జీవిత విధానమును వారు వెదకవలసి యున్నది. అన్యజనులు క్రీస్తు లోనికి ప్రవేశించినప్పుడు, వారు తమ జీవిత విధానమును మార్చుకొనవలసినవారై యుండిరి. (2వ అధ్యాయం అన్యజనులు తొల్లిటి క్రియలను వారు క్రీస్తునంగీకరించిన మీదట వారు ప్రవర్తించాల్సి ఉండిన జీవిత విధానముతో పోల్చుచు, తారతమ్యమును చూపించుచున్నది.) యూదులైన లేదా అన్యజనులైన లేదా అన్యజనులైన క్రైస్తవులు తగిన నడక ఆచరణాత్మకంగా అభ్యసించుటకు, వారికి పౌలు ఈ వాక్యభాగములో ఇచ్చినటువంటి నిరంతరాయమైన ప్రోత్సాహము మరియు ప్రోద్బలము అగత్యమై యుండినవి. ఎఫెస్సు పట్టణంలో మూడు రకములైన ప్రజలుండిరి: క్రైస్తవేతరులైన యూదులు, క్రీస్తునంగీకరించని అన్యజనులు, మరియు "ఒక్క నూతన పురుషుడు," "సిలువ ద్వారా దేవునితో" సమాధానపరచబడిన క్రీస్తు యొక్క "ఒక్క శరీరము" అని సంబోధింపబడిన (2:15, 16) యూదులు మరియు అన్యజనులలో నుండి క్రీస్తునంగీకరించిన విశ్వాసులు. ఈ మూడు గుంపులకు చెందినవారి గూర్చి పౌలు 1 కొరింథీయులకు 10:32లో ప్రస్తావిస్తూ, "యూదులు" మరియు "గ్రీసు దేశస్థులు" మరియు "దేవుని సంఘము" అని సంబోధిస్తున్నాడు.

**వారైతే** [అన్యజనులు] **అంధకారమైన మనస్సుగలవారై** అను మాటల్లో మూడు అభిప్రాయములున్నవి: (1) తన చదువరుల పూర్వ జీవితములకును, క్రీస్తునందలి వారి నూతన జీవితములకును మధ్య గల స్పష్టమైన తేడాను పౌలు మనముందుంచుచున్నాడు, అన్యజనుల జీవితములలో ప్రశంసిపదగినది ఏమియు లేదని ఆయన చెప్పుచుండెనా? లేదు, కానీ క్రీస్తు లేకుండా గడుపబడుచుండిన అంధకార జీవితమును అయన ఉదాహరణంగా చిత్రీకరించుచుండెను. (2) వారు క్రీస్తు నందు కనుగొనిన నూతన విధానము ప్రకారము జీవించవలెనని పౌలు ఈ క్రైస్తవులను హెచ్చరించుచుండెను. వారి "మునుపుండిన" మరియు "ఇప్పుడున్న" జీవన శైలులకు మధ్య తారతమ్యము ఎంత గొప్పదై యుండునో, ఆయన ఉపదేశములు వారి సమాజములో అంత గొప్పగా సార్థకమైనవై యుండును. (3) అపొస్తలుడు తొలుత ఆలోచనా ప్రక్రియతో మొదలుపెట్టి ఆ తరువాత క్రియల గూర్చి మాటలాడాడు ఏలయనగా ఒకడు మొదట ఆలోచిస్తాడు, ఆ తరువాతే తదనుగుణమైన క్రియలకు పూనుకొంటాడు.

"అంధకారమైన" (*mataiotēs*) అను పదము శూన్యమును లేక గురిలేని విషయమును సూచిస్తుంది. "అంధకారమైన వారి మనస్సు"లో, మనస్సులోని మూర్ఖపు ఊహాకల్పన మరియు స్వతస్సిద్ధమైన భ్రష్టత్వము కలిసియున్నవి (రోమీయులకు 1:21, 28 చూడుము). అన్యజనుల ఆలోచనా ధోరణి ఈ కోవకు చెందినదై యుండింది. "గనుక, దేవునితో ఉండవలసిన సరైన సంబంధము లేనందు వలన, అన్యజనుల ఆలోచనలు ప్రాణాంతకమైన పొరపాట్లకు గురియగుచున్నవి. వాస్తవములపై ఉండాల్సిన పట్టును కోల్పోయాయి గనుక బుద్ధిహీనతకు ఎర అయ్యాయి."[1]

**వచనము 18.** అన్యజనుల మనస్సు యొక్క పరిస్థితి గూర్చిన పౌలు వర్ణన

కొనసాగుచున్నది. **తమ హృదయ కాఠిన్యమువలన తమలో నున్న అజ్ఞానము** అను మాటలు "వారి అంధకారమైన మనస్సు గూర్చిన" ఒక వ్యాఖ్యానమై యున్నది. అన్యజనుల ఆలోచనలలో బుద్ధిహీనత ఏర్పడింది ఏలయనగా దేవుడు సమకూర్చిన వెలుగు (జ్ఞానము) అణగద్రొక్కబడి తృణీకరింపబడింది. అవిశ్వాసులైన అన్యజనులకును మరియు క్రైస్తవులకును మధ్య ఉండిన తారతమ్యము అతి స్పష్టమైనదై యుండింది: విశ్వాసులు దేవుని సత్యమును అంగీకరించారు గనుక "వారి హృదయ నేత్రములు తెరువబడినవి." అన్యజనుల గ్రహింపు అను నేత్రములు ఉద్దేశపూర్వకంగా అంధకారమయమయ్యాయి గనుక, వారు దేవుని వలన, అనగా సత్యమునకు మరియు వెలుగునకు మూలాధారమైన వాని వలన **కలుగు జీవములో నుండి వేరుపరచబడిన వారయ్యారు**. వారు దేవుని నుండి వేరుపరచబడిన వారైనందు చేత, వారిలో ఆధ్యాత్మిక జీవము లేకుండింది. వారు "అపరాధములలోను పాపములలోను చచ్చినవారై యుండిరి" (2:1) గనుక వారి పాపమునకు ప్రతిఫలముగా వారు నిత్య మరణము కొరకు ఎదురుచూడవలసి వచ్చింది (రోమీయులకు 6:23). వారు వెలుగును తృణీకరించినందు వలన జీవమునే తృణీకరించినవారయ్యారు.

**తమలో నున్న అజ్ఞానము చేత** అన్యజనులు దేవుని వలన కలుగు జీవములో నుండి వేరుచేయబడిన వారయ్యారు. వారి తెలివిలేనితనము బుద్ధిపూర్వకమైన స్వభావముతో కూడినదై యుండెను ఏలయనగా దేవుడు వారికి కలుగజేసిన వెలుగును వారు తృణీకరించారు (రోమీయులకు 1:18-23 చూడుము). అన్యజనులు **తమ హృదయ కాఠిన్యము వలన** అజ్ఞానులయ్యారు, వారు దేవుని తెలిసికొనగోరలేదు గనుక ఆయన అనుగ్రహించిన వెలుగునకును జీవమునకును విరోధముగా తమ హృదయములను బుద్ధిపూర్వకంగా కఠినము చేసుకొన్నారు. "కఠినత్వము" *pōrōsis* యొక్క అనువాదమై యున్నది మరియు క్రొత్త నిబంధనలో రూపకాలంకారంగా ప్రయోగింపబడుచు "కఠినత్వము లేక అంధత్వము" అను అర్థమిచ్చుచున్నది.[2] 18వ వచనంలో మరియు క్రొత్త నిబంధనలోని ఇంకా రెండు సందర్భములలోను (మార్కు 3:5; రోమీయులకు 11:25), అది "మానసిక మరియు నైతిక కఠినత్వము" అను అర్థమిచ్చునట్లుగా ప్రయోగింపబడింది.[3] "హృదయము" *kardia* యొక్క అనువాదమై యుండి, "శారీరక, ఆధ్యాత్మిక మరియు మానసిక జీవిత కేంద్రమని" అర్థమిచ్చుచున్నది.[4] బుద్ధిపూర్వకంగా తన హృదయమును కఠినం చేసుకొనువాడు దేవుని గూర్చిన గ్రహింపు కలిగియుండనేరడు, వాడు అజ్ఞానుడై, ఆధ్యాత్మిక అంధకారములో జీవిస్తాడు.

**వచనము 19.** రోమీయులకు 1వ అధ్యాయంలో పేర్కొనబడినవారి వలెనే, ఇచ్చట వర్ణింపబడినవారు కూడ వారికి అనుగ్రహింపబడిన వెలుగును తృణీకరించారు; వారి హృదయములు కఠినమయ్యాయి. గనక వారు మరింత ఘోరమైన దుర్మార్గులయ్యారు. **వారు** అను పదము ఇంతకు మునుపు పేర్కొనబడినవారికి, అనగా తమ కఠినత్వము వలన కలిగిన కొన్ని పర్యవసానములకు ఎరయైనవారికి సంబంధించినదై యున్నది. **తమ మనస్సునకు కలిగిన వ్యర్థత** అను పదజాలము *apēlgēkotes* యొక్క అనువాదమై యుండి, "బాధ లేక దుఃఖము అను అనుభుతి అసలే కలుగకపోవుట ... ఉదాసీనత" అని అర్థమిచ్చుచున్నది.[5] వారి మనసాక్షి అనుభూతి చెందగల యాతన సామర్థ్యమును మించి, ఈ అన్యజనులు తమ్మును తామే కామకత్వమునకు అప్పగించుకొనిరి (*paredōkan*); అనగా,

వారు పాపిష్ఠి జీవిత విధానమునకు సంపూర్తిగా తమ్మును తాము అప్పగించుకొన్నారు. వారు **సిగ్గులేనివారై యుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు** అప్పగించుకొన్నారని ఈ వాక్యభాగము తెలియజెప్పుచున్నది. ఇది అన్యజనులకు చేయబడినది కాదు, కానీ చేయుటకు వారే ఎన్నుకొనిన విషయమై యున్నది.

అన్యజనులు ఎంపిక చేసుకొనిన విషయాలను మూడు పదములు వర్ణించుచున్నవి: "కాముకత్వము," "అపవిత్రత," మరియు "అత్యాశ." "కాముకత్వము" (*aselgeia*) అనగా, "బలత్కారముతో కూడిన మెహము"; "అపవిత్రత" (*akatharsia*) అనగా, "విస్తరించి చెప్పుకొనదగిన నైతిక మాలిన్యము"; "అత్యాశ" (*pleonexia*) అనగా, "కట్టుదిట్టములేని పేరాసగల కోరిక."[6] అన్యజనులు చేసుకొనిన ఎంపికల మూలమున, దేవుడు భ్రష్ట మనస్సునకు వారిని అప్పగించాడు (రోమీయులకు 1:24, 26, 28).

## "ప్రాచీన స్వభావము నుండి నవీన స్వభావమునకు తిరుగుము" (4:20–24)

### "ప్రాచీన స్వభావమును వదలుకొనుము" (4:20–22)

**20అయితే మీరు యేసునుగూర్చి విని, 21ఆయనయందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయనయందు ఉపదేశింపబడినవారైనయెడల, మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారుకారు 22కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని.**

**వచనము 20.** వారి ప్రస్తుత జీవితములను పూర్వపు జీవితములతో పోల్చుటకు పౌలు మొదలుపెట్టాడు. **అయితే ... మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారుకారని** ఆయన చెప్పుచున్నాడు. NLT బైబిలు ఇలా చెప్పుచున్నది, "అయితే మీరు క్రీస్తును గూర్చి నేర్చుకొన్నప్పుడు మీకు ఉపదేశింపబడినది అది కాదు."

"కాబట్టి ... మీరు *యిక మీదట నడుచుకొనవలదని*" 4:17లో చెప్పుచు, పౌలు ఈ విభాగాన్ని మొదలుపెట్టాడు. "నడుచుకొన*వలదు*" (నొక్కి చెప్పింది చేర్చబడింది) అను మాటలే "మీరు నడుచుకొన కూడదు" అని అక్షరాలా అనువదించవచ్చును. పౌలు పలుకుచున్న మాటలు "మీరు" అను మాటను "అన్యజనులు"తో (4:17) నిర్ధారణగా పోల్చుచూ తారతమ్యాన్ని చూపించాయి. "నేర్చుకొనుట" అను క్రియా పదము నిర్ణీతముకాని కాలము (tense)లో ఉన్నది, గనుక, నిస్సందేహంగా, అది ఎఫెసీయుల అన్యమత ప్రవేశమును సూచిస్తుంది. "క్రీస్తును నేర్చుకొన్నారు" అను మాటలు అక్షరాలా "ఆ క్రీస్తునే నేర్చుకొన్నారు" అయియున్నది. ఫిలిప్పీయులకు 3:10, 11లో, పౌలు "ఆయనను [క్రీస్తును] ఎరుగు నిమిత్తము" అను తన కోరికను వ్యక్తము చేయుచున్నాడు, మరియు కొలొస్సయులకు 2:6, 7లో "ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన" వాని గూర్చి మాటలాడుచున్నాడు. ఈ వాక్యభాగములలో – ఎఫెసీయులకు 4:17–32 కలుపుకొని – కేవలము క్రీస్తును గూర్చి ఎరుగుట లేదా క్రీస్తు సిద్ధాంతమును ఎరుగుట కంటె యింకా ఎంతో ఎక్కువ వివరమున్నది. ఈ వాక్యభాగములలో క్రీస్తు మూర్తివంతమైన అంశమై యున్నాడు; బోధింపబడినవాడు అయనే, అంగీకరింపబడినవాడు ఆయనే, ఎరుగబడినవాడు

ఆయనే, మరియు ఎఫెసీయులు నేర్చుకొన్నది కూడా ఆయన్నే.

**వచనము 21.** పౌలు తన మందలింపును వివరిస్తున్నాడు: **అయితే మీరు యేసును గూర్చి విని, ఆయనయందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయన యందు ఉపదేశింపబడినవారైన యెడల**. "అయితే ... యెడల" అను మాటలు రెండు గ్రీకు పదముల విభక్తి ప్రత్యయములను అనువదించుచున్నవి (*ei*, "యెడల") మరియు (*ge*, "నిజముగా, దానినిబట్టి"). ఈ రెండు కలుపబడిన మాటలు, "సరైన విధంగా భావించుకొనబడినదని నమ్మబడుచున్న ఒక విషయము" అని సూచిస్తున్నాయి.[7] ఆయన తెలియజెప్పనై యుండిన విషయాన్ని పౌలు ప్రశ్నించుచుండలేదు లేక, సందేహించుచుండలేదు, కానీ ఆత్మవిశ్వాసముతో కూడినది మరియు సరైన భావననే వ్యక్తము చేయుచుండెను.

"మీరు యేసును గూర్చి విని" అని చెప్పుట ద్వారా, ఎఫెసీయులు తొల్దొలుత వినిన సువార్త విషయాన్ని పౌలు ప్రస్తావించుచుండెను (1:13 చూడుము). వారు "ఆయన గూర్చి విన్నారు" అనగా, సత్య వాక్యము అపొస్తలుడైన పౌలు చేత ప్రచురింపబడుట ద్వారా వారు యేసును గూర్చిన సందేశమును విన్నారని అర్థం (కొలొస్సయులకు 1:5; అపొస్తలుల కార్యములు 19:1–10 చూడుము).

> క్రీస్తును గూర్చి వినుటకు సంబంధించినంత వరకు, గ్రీకు మూల గ్రంథ పాఠములో, క్రీస్తు విషయంలో వాడబడిన సర్వనామము "వినుటకు"తో ద్వితీయా విభక్తితో [కర్మకారకంలో] ఉన్నది. ఎవరి మాటలైతే ఒకడు వినునో ఆ వ్యక్తి [ఈ వాక్యము] షష్ఠీ విభక్తితో [సంబంధ కారకంలో] ఉండుటతో, ఎవరి గూర్చియైతే ఒకడు వినునో ఆ వ్యక్తి ద్వితీయా విభక్తితో [కర్మకారకంలో] ఉండును ... కాబట్టి క్రీస్తును గూర్చి వినుట అనగా, క్రీస్తును గూర్చి ప్రచురము చేయబడుచుండిన దానిని వినుచుండిన వారిలో ఉండుటయై యున్నది.[8]

ఎఫెసీయులు క్రీస్తు మరియు ఆయన మార్గమును (4:20, 21) గూర్చి విన్నారు. ఈ తొలి ఉపదేశము వెనువెంట, వారు క్రీస్తులోనికి బాప్తిస్మము ఇవ్వబడిరి. "ఆయనయందు ఉపదేశింపబడినవారై" అను మాటలు, వారు క్రీస్తునంగీకరించునట్లు వారిని ప్రేరేపించినది, వారు తొలుత వినిన సువార్త తరువాత పొందిన ఉపదేశములను సూచిస్తున్నాయి. వారు క్రీస్తునంగీకరించిన పిదప వారికి "ఆయనయందు" యింకా ఎక్కువ విషయాలు ఉపదేశింపబడినవి, తత్ఫలితంగా వారు "ఆయనయందు" ఆధ్యాత్మికంగా ఎదిగారు.

"[ఆయన] యేసునందు సత్యము ఉన్నట్టుగా" అను మాటలు యేసు సత్యమునే మూర్తీభవించినవాడై యున్నాడని గుర్తుచేయుచున్నవి (యోహాను 14:6 చూడుము). ఎఫెసీయులు యేసును గూర్చి విని అంగీకరించిన సత్యము మరియు వారికి "ఆయన యందు" ఉపదేశింపబడిన సత్యము వారు అన్యజనుల వలె కాదు, కానీ వారు క్రీస్తునందు కనుగొనిన నూతన జీవితమును జీవించవలెనను ఆదేశముల నిచ్చినది.

**వచనము 22.** 22 మొదలుకొని 24 వరకు గల వచనములలో మూడు చర్యలు పేర్కొనబడియున్నవి. ఎఫెసీయులు ఏమి చేయవలెనని ఆయన వారికి బోధించెనో దానినే (4:20, 21) అపొస్తలుడు వివరించుచుండెనా, లేక ఈ చర్యలు సహోదరులకు ఉపదేశింపబడిన దాని ఫలితములై యుండెనా? అవి బహుశా అనివార్యమైన ఆజ్ఞావాచకములు కాకపోయియుండవచ్చును, ఎందుచేతననగా పౌలు, "మీరు వినియున్నారు ... మీకు ఉపదేశింపబడినది" మరియు "వదలుకొని" అని సెలవిచ్చాడు.

వారికి అదివరకే నేర్పింపబడిన విషయముల వివరములను పౌలు తెలియజేయుచుండెనని తెలియుచున్నది, తత్ఫలితంగా వారు సువార్తకు విధేయులయ్యారు. అనగా, వారు విన్నారు, వారికి నేర్పింపబడింది, గనుక క్రీస్తునంగీకరించినప్పుడు వారు "ప్రాచీన స్వభావమును" వదలుకొనుట ద్వారా ఉపదేశములకు సముచితంగా ప్రతిస్పందించారని మరొక మాటలో చెప్పుకొనవచ్చును.

మొదటి చర్య **ప్రాచీన స్వభావమును వదలుకొనవలెను**. ఈ నిర్దిష్ట చర్య ఎప్పుడు చేపట్టబడిందో ఈ వచనము సరిగ్గా తెలియజెప్పుట లేదు; ఏది ఏమైనా, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు ఆయనతో కూడ పాతిపెట్టబడియున్నారని రోమీయులకు 6:2–6 సెలవిచ్చుచున్నది. ఈ విధంగా, ఒకడు పాపము విషయమై చచ్చినవాడై నూతన జీవమునకు లేపబడినవాడగును. క్రీస్తుతో కూడ మరణించి తిరిగి లేచినవారి గూర్చియైతే, "మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము" అని పౌలు 6వ వచనంలో చెప్పుచున్నాడు. ఈ వాక్యభాగములో గల "ప్రాచీన స్వభావము … నూతన స్వభావము" గూర్చిన భావము (4:20–24), ఆయన రోమీయులకు 6వ అధ్యాయంలోని మాటలు వ్రాయుచుండినప్పుడు కూడ పౌలు మనస్సులో ఉండింది. ఇంకా, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు "క్రీస్తును ధరించుకొనియున్నారని" పౌలు ధ్రువీకరించాడు (గలతీయులకు 3:27), ఇది "నూతన స్వభావమునకు" పరోక్షంగా వర్తించు వాస్తవమైయున్నది. కాబట్టి, 4:22లో ఈ చర్య నిమిత్తము ఒక కాలము నియమింపబడింది – ప్రాచీన స్వభావము వదులుకొనుట *బాప్తిస్మము పొందిన సమయంలో* జరుగుతుంది.

"ప్రాచీన స్వభావము"నకు సంబంధించినంత వరకు, "ప్రాచీన" (*palaios*) అను పదము "క్షయించిపోయిన, శిథిలమైన, నిరుపయోగకరమైన"[9] అను అర్థమిచ్చుచున్నది, "స్వభావము" (*anthrōpos*), ఈ ప్రస్తావన ఎఫెసీయులను వారు రక్షింపబడక మరియు పాపము యొక్క పెత్తనం క్రింద ఉండినప్పటి పూర్వపు స్థితిని చిత్రించుచున్నది. "ప్రాచీన స్వభావమును" వదలుకొనుట కేవలము దుర్గుణములను విడిచిపెట్టుట కాదు, కానీ గతమునకు నిశ్చయాత్మకమైన ఒక నిర్ణయముతో దూరముగా తొలగిపోవుటయై యుండింది. వదిలిపెట్టబడిన విషయము, "పాపము పెత్తనం చెలాయించుచుండిన జీవితము జీవించుచుండిన ప్రాచీన పురుషుడై" యుండెను.[10]

ప్రాచీన పురుషుడు **మోసకరమైన దురాశల వలన చెడిపోవుచుండెను**. "చెడిపోవుచుండిన," వర్తమాన కాలిక విశేషణము, నిరంతరాయంగా కొనసాగుచుండుటనుబట్టి ప్రాచీన పురుషుడు అంతకంతకు ఘోరంగా తయారగుచుండిన ఒక ప్రక్రియ గూర్చి చెప్పుచున్నది. "దురాశలు" *epithumia* యొక్క అనువాదమై యుండి, ఈ సందర్భములో "ఒక అత్యాశ, ఒక ప్రగాఢ కోరిక" అను అర్థమిచ్చుచున్నది.[11] ఈ దురాశలు "మోసకరమైనవై" యుండినవి అనగా, అవి ఆహ్లాదకరమైన ఒక జీవితాన్నిచ్చునని వాగ్దానం చేసాయి కానీ అవి అవినీతిమయమైన జీవితమునకు దారి తీసాయి. మోసము, అన్యజనుల వాదనమును వర్ణించింది (2:3). విశ్వాసులు ఇట్టి జీవిత విధానమును విడిచిపెట్టారు, ఏలయనగా అది సువార్త సత్యమునకు వ్యతిరేకమైనదై యుండింది (4:14,

15; 2 థెస్సలొనీకయులకు 2:10). జీవితము గూర్చిన అసత్య తత్వము, సత్యమునకును అబద్ధమునకును మధ్యనుండు తారతమ్యమును విచక్షణాపూర్వకంగా వివేచించనివారిని తన వలలో చిక్కించుకొంటుంది (కొలొస్సయులకు 2:8).

**"నూతనపరచబడుడి" (4:23)**

**[23]మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై.**

**వచనము 23.** మూడు చర్యలలో మొదటిది, "వదలుకొనుట," ఎఫెసీయులు బాప్తిస్మము పొందినప్పుడు గతంలో చేయబడిన విషయమై యుండింది. రెండవ చర్య ఒక ప్రక్రియయై యుండింది, **చిత్తవృత్తియందు నూతనపరచబడుట**. "నూతనపరచబడుట" (*ananeoō*) "అంతర్గతములోని సంస్కరణ చేత నవీకరణము చేయబడుటయై"యున్నది.[12] ఇచ్చుట ప్రయోగింపబడిన వ్యాకరణ సంబంధ రూపము "చర్య ఎప్పుడు జరుగుతుందోయను విషయంతో ఎటువంటి అంతర్భావమైనను లేకుండ నిరంతరాయంగా కొనసాగు ... చర్యను" సూచిస్తుంది, మరియు "కర్త తనపై తానే లేక తనకు సంబంధించినంత మేరకు ఏదో ఒక విధంగా చర్య తీసుకొనుచున్నాడని" చూపిస్తుంది.[13] ప్రాచీన స్వభావమును వదలుకొను చర్య బాప్తిస్మము సమయంలో ఒక్క సారే జరిగిన కార్యమై యుండగా, నిరంతరాయంగా కొనసాగుచుండిన నూతనపరచబడుటయను ఈ ప్రక్రియ క్రైస్తవ జీవితకాలమందంతట జరుగుచునే యుంటుంది.

ఇచ్చుట "చిత్తవృత్తి"యను పదము పరిశుద్ధాత్మను గూర్చిన ప్రస్తావన కాదు, ఏలయనగా పౌలు "మీ చిత్తవృత్తియందు" అని చెప్పుచున్నాడు (ఉద్ఘాటన గమనించండి). "చిత్తము" అనునది మానవుని మేధావి యొక్క సామర్థ్యము సంబంధమైనదై యుండి, వాడు సహేతుకముగా తర్కించి అర్థం చేసుకొనుటకు వానికి గల సామర్థ్యమును గూర్చిన విషయమై, "నైతిక ఆలోచనా ధోరణికి సంబంధించిన అవయవమై" యున్నది[14] (4:17 మరియు రోమీయులకు 1:28; 7:23 చూడుము). "చిత్తము" "మనస్సు"తో కూడ పేర్కొనబడింది, కానీ ఈ రెండు వేరువేరైయున్నవి. అది దేవునితో కూడ నుండు సహవాసములో ఆనందానుభూతి చెందు ఒకని వ్యక్తిత్వమై యుండి, దేవుని స్వరూపములో చేయబడినదై యున్నది (ఆదికాండము 1:26, 27 చూడుము). "చిత్తము" మరియు "మనస్సు" – ఈ రెండింటి నడుమ గల వ్యత్యాసమును పౌలు 1 కొరింథీయులకు 14:14లో చక్కగా వివరించాడు. వ్యక్తిత్వము (చిత్తము) మరియు సరైన విధంగా తర్కించుటకు గల సామర్థ్యము (మనస్సు) అనుదినము నూతనపరచబడుచుండవలెననునది మన అవగాహనయై యుండవలెను (రోమీయులకు 12:2; 2 కొరింథీయులకు 4:16 చూడుము). ఈ నవీకరణమును తనలోనే కలుగజేసుకొనుటకు క్రైస్తవుడు కార్యశీలకంగా పనిచేయుచున్నాడని ఇచ్చుట ప్రయోగింపబడిన క్రియా రూపము సూచిస్తుంది.

**"నవీన స్వభావమును ధరించుకొనవలెను" (4:24)**

**[24]నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను ...**

**వచనము 24.** ఈ సందర్భములో పౌలు చేత పేర్కొనబడిన మూడవ చర్య **నవీన స్వభావమును ధరించుకొనవలెను**. ప్రాచీన స్వభావమును వదలుకొనిన విధంగానే, ఈ చర్య సహితము నిర్దిష్టముగా పేర్కొనబడని సమయంలో జరిగిన విషయమై యున్నది. వదలుకొను చర్య బాప్తిస్మ సమయంలో జరిగింది, నవీన స్వభావము ధరించుకొను చర్య సహితము ఆ సమయంలోనే జరిగింది. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు, వాడు క్రీస్తులో ఉన్నాడు గనుక ఒక "నూతన సృష్టి" అయ్యాడు (2 కొరింథీయులకు 5:17). క్రీస్తునందుండుట వలన, వాడు శరీరములో, అనగా సంఘములో, భాగమై యుండి, దేవుని యింటివారిలో సభ్యుడైయున్నాడు (2:19 చూడుము).

దేవుని బిడ్డగా, క్రైస్తవుడు తన కుటుంబ పోలికను ధరించుకొనవలసియున్నది. కాబట్టి, నూతన పురుషుడు **దేవుని పోలికగా** ఉన్నాడని పౌలు చెప్పుచున్నాడు. నూతన స్వభావము కాలము సందర్భములో నూతనమైనది కాదు (అదే అయివుండి యుంటే పౌలు దానిని వ్యక్తము చేయుటకు *neos* అను పదమును ప్రయోగించెడి వాడే), కానీ అది శ్రేష్ఠతలో నూతనమైనదని అర్థము (ఇచ్చట ఈ విషయము *kainos* అను పదము చేత వ్యక్తము చేయబడింది). ఈ నూతనత్వము "ప్రాచీనమైన దానికి వ్యతిరేకమైనదై" యున్నది అనగా, ప్రాచీనమైనది "వయస్సు మూలమున పాడయ్యింది."[15] ఇదే పత్రికలో అటుతరువాత, ఈ అభిప్రాయమును పౌలు ఇలా వ్యక్తము చేసాడు, "మీరు ప్రియులైన పిల్లలవలె, దేవునిని పోలి నడుచుకొనుడి" (5:1). ప్రక్రియ ఒక సృష్టియైయున్నది. దేవుడు నేల మట్టి నుండి తొలి మానవుని సృజించి వాని భౌతిక జీవితము కొరకైన జీవము వానికిచ్చిన విధంగానే, వారి ఆధ్యాత్మిక జీవితములో వారు ఆయనను పోలియుండునట్లు ఆయన పతనమైన మానవుని నుండి నూతన పురుషులను సృజించాడు. మనము సృష్టిని గూర్చిన భావమును ఇంతకు మునుపు ఎదుర్కొన్నాము, ఆ సమయంలో విశ్వాసులు "సత్క్రియలు చేయుటకై క్రీస్తు యేసు నందు సృష్టింపబడిరని" పౌలు పలికాడు (2:10). ఈ ప్రక్రియలో దేవునికిని మానవునికిని మధ్య గల సహకారము గమనించదగును అనగా దేవుడు తీసుకొనిన చొరవ (2:1–22) మరియు మనము సువార్తనంగీకరించుచు బాప్తిస్మములో క్రీస్తును ధరించినప్పుడు (గలతీయులకు 3:27) నూతన స్వభావమును ధరించుట ద్వారా నెరవేర్చవలసియున్న బాధ్యతలో అది చూడనగును.

**నీతి** క్రైస్తవులైనవారికి అనుగ్రహింపబడిన ఒక మంచి లక్షణమై యున్నది. మానవునిలో తన సొంతమని చెప్పుకొనదగు నీతి ఏమియు లేదు; వాడు పాపములో జీవించినప్పుడు, వాడు "నీతి విషయమై నిర్బంధము లేనివాడై" యుండెను (రోమీయులకు 6:20). "మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను [యేసు క్రీస్తును] దేవుడు మన కోసము పాపముగా చేయుట" ద్వారా (2 కొరింథీయులకు 5:21) ఆయన మానవుని నీతి యగుటకు యేసు క్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు (1 కొరింథీయులకు 1:30, 31). కాబట్టి, ఒకడు సువార్తకు లోబడినప్పుడు, వాడు నీతికి దాసుడగును (రోమీయులకు 6:17, 18). క్రీస్తుయేసునందున్నవారు నీతిమంతులై యున్నారని దేవుడు ఘోషించాడు; నూతన పురుషుని సృజించుటలో గల ఉద్దేశము అదే. మనము ఇతరులతో కలిగియున్న సందర్భములనుబట్టి చేయుచుండు సరైన పనుల ద్వారా ఈ నీతి తనంతట తాను స్పష్టంగా కనుపర్చుకొంటుంది.

**పరిశుద్ధత** కూడా దేవుని పోలికను సూచిస్తుంది, గనుక ఎఫెసీయులు దేవుడు పరిశుద్ధుడైయున్న విధంగా (1 పేతురు 1:16) వారును పరిశుద్ధులై యుండవలెనని కోరబడిరి. దీనికి అదనంగా, నీతి విశ్వాసులు వారి తోటి మానవులతో కలిగియుండు సంబంధములలో ప్రదర్శింపవలసిన దేవుని ఒక లక్షణమైయున్న విధంగా, పరిశుద్ధత అనగా దేవుని పోలి యుంటూ దేవునికి సముచితమైన దానిని సమర్పించుకొనుటయై యున్నది. నూతన స్వభావము తోటి మానవులతోను మరియు దేవునితోను కలిగియుండు సంబంధములలో తన బాధ్యతలను నెరవేర్చుతుంది. నీతి మరియు పరిశుద్ధత **సత్యము వలన కలుగు** విషయములై యున్నవి; అనగా దేవుని ప్రత్యక్షత యొక్క సత్యము ఈ రెండు సలక్షణములను బోధిస్తూ, అపవిత్రమైన మరియు అవినీతికరమైన అన్యజనుల జీవిత విధానమును వ్యతిరేకిస్తుంది (4:17-19).

### "సత్యము కొరకు అబద్ధము నుండి తొలగుము" (4:25)

**25మనము ఒకరికొకరము అవయవములమై యున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను.**

ఒక క్రైస్తవుడుగా నడుచుకొనుట, లేదా జీవించుట, అనగా క్రీస్తు శరీరములోని భాగంగా సరైన విధంగా పనులుచేయుటకు నేర్చుకొనుటయై యున్నది; కానీ వ్యక్తిగతమైన అభివృద్ధి కూడా ఆవశ్యకమై యున్నది. పౌలు ఈ ప్రక్రియను చిత్తవృత్తి యొక్క ఒక నవీకరణముగా వర్ణించాడు. 4:25-32లో, క్రీస్తు యొద్దకు వచ్చువాడు చీకటిలో నుంచి వెలుగులోనికి, ప్రాచీన స్వభావము నుంచి నూతన సృష్టిగా ఎలా పరివర్తనము గావించుకొనగలడోయను నిర్దిష్టమైన వివరములను ఆయన ఇచ్చాడు.

**వచనము 25.** ఇచ్చట యియ్యబడిన మందలింపు జెకర్యా 8:16 యొక్క యథేచ్ఛమైన ఉల్లేఖనమై యున్నది. ఈ వాంగ్మూలము నూతన స్వభావమును ధరించుకొనుట, దేవుని పోలి యుండుట, మరియు మనము పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుటయను భావమును గూర్చిన ఒక ఆచరణాత్మకమైన అన్వయమును మొదలుపెట్టుచున్నది. **కాబట్టి** (NASB) అను పదము పౌలు తెలియజెప్పనై యుండిన విషయమును ఆయన ఇంతకు మునుపు రచించిన వివరముతో ముడిపెట్టుచున్నది. క్రైస్తవులముగా, మనము దేవునికి చెందినవారమైనందునుబట్టి మాత్రమే కాదు, కానీ **మనము ఒకరికొకరము అవయవములమై యున్నందునుబట్టి** కూడా మనము ఇతరులతో సత్యమే మాటలాడవలసి యున్నది. ఈ పత్రికయందంతటను, సంఘము క్రీస్తు శరీరమై యున్నదనియు, క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నాడనియు పౌలు చూపిస్తున్నాడు. క్రీస్తు యొక్క ఆధ్యాత్మిక శరీరములోని సభ్యులు, భౌతిక శరీరములోని అవయవముల వలెనే, శిరస్సు యొక్క చిత్తమునే నిర్వర్తించుచు ఒకరికొకరము పరిచర్య చేయవలసినవారమై యున్నట్లయితే, ఒక శరీరము చేయవలసి యున్నట్లుగా, **సత్యమే మాటలాడవలసిన** అవసరం ఎంతైనా ఉన్నది. "అబద్ధము" అని అర్థమిచ్చుచున్న గ్రీకు నామవాచకము (*pseudos*), సమస్త అబద్ధమును సూచిస్తుంది, అందులో అబద్ధమాడుట "ఒక ముఖ్య సందర్భమై"యున్నది.[16] ప్రాచీన స్వభావము ఒక్కసారే

వదలుకొనబడిన తీరులోనే, ఇకమీదట ఎప్పటికిని అబద్ధమాడకుండునట్లు అబద్ధమాడుటను ఒక్కసారే మానివేయవలసియున్నదని **అబద్ధమాడుట మాని** అని అర్థమిచ్చు గ్రీకు పదములు సూచిస్తున్నాయి.[17] ఇందులో సకల విధములైన మోసములు, సగము సత్యము చెప్పుచు వంచించుట, సంపూర్ణ సత్యము ఆశించు వాస్తవములను బయటపెట్టకుండుట కూడ భాగమై యున్నవి. ఈ పదజాలముతో, ఒక ప్రయోగాత్మకము మరియు నిర్దిష్టమునైన నూతన పురుషుని యొక్క నీతియుక్తమైన ప్రవర్తన గూర్చిన చర్చను సత్యమే మాటలాడుటతో మొదలుపెట్టుచు, పౌలు పరిచయము చేసాడు.

### "కోపమును అదుపులో ఉంచుకొనుడి" (4:26, 27)

**26కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు, 27అపవాదికి చోటియ్యకుడి.**

**వచనము 26.** పౌలు తాననుకొనుచుండిన విషయాన్ని విశదము గావించుటకు పాత నిబంధన వాక్యభాగములోని, కీర్తనలు 4:4లోని, ఒక యథేచ్ఛమైన ఉల్లేఖనమును ఉపయోగించాడు: **కోపపడుడి, గాని పాపము చేయకుడి.** పౌలు మనము "కోపపడుటకు" అనుమతి నిచ్చుటలేదు, కానీ కోపము వచ్చునని ఆయన గుర్తించాడు. 26 మరియు 27 వచనములలోని మందలింపులు కోపపడుటలో గల అపాయమును చూపిస్తున్నాయి. పౌలు 26వ వచనములోను 31వ వచనములోను "కోపము" అను పదమును వాడుచున్నాడు *orgizō* (4:26) మరియు *orgē*; (4:31). సందర్భమును విమర్శనాత్మకముగా విచారించి చూచినప్పుడు, *orgizō* అదుపులోనున్న ఉగ్రతయై యున్నది, అయితే *orgē* పూర్తిగా విడుదల గావింపబడిన కోపము లేదా ద్వేషమై యున్నది, అది అదుపులో లేనిదై యుండవచ్చును. నీతియుక్తమైన కోపము ఒకటున్నది, ఏలయనగా దేవుడు దైవభక్తిలేనితనమునకు మరియు అవినీతికి విరోధముగా తన ఉగ్రతను *orgē* కుమ్మరిస్తాడు (రోమీయులకు 1:18). వారి యెదుట ఆయన యొక్క దేవత్వము గూర్చి సమృద్ధియైన నిదర్శనము ప్రదర్శింపబడినప్పటికిని ఆయనయందు విశ్వసించుటకు కొందరు ప్రదర్శించిన అనిష్టమునుబట్టి క్రీస్తు వారిపై orgē కోపపడ్డాడు (మార్కు 3:5), కానీ ఆయనకు సహేతుకమైన హేతువుండింది మరియు ఆయన అట్టి కోపమును నీతిమంతమైన విధానములో ప్రదర్శించాడు.

సకల విధములైన కోపము తప్పు కాదు, కానీ కోపము అపాయకరమైనదై యుండగలదు. కోపముతో ఉన్నప్పుడు, మనము పాపిష్టి పనులు చేయవచ్చును లేదా పాపిష్టి పలుకులు పలుకవచ్చును. "కోపపడుడి, అట్లయినను పాపము చేయకుడని" పౌలు చెప్పుచున్నాడు. ఇంకా, **సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదని** ఆయన చెప్పిన సందర్భములో పౌలు కోపముతో కూడిన వైఖరి వలదని ఆజ్ఞాపించాడు. ఈ పదజాలములో "కోపము"ను (*parorgismos*) తెలియజేయుచున్న భిన్నమైన పదమున్నది మరియు "నిశ్చేష్టమైన బలము కలిగియుండి రెచ్చగొట్టబడిన కోపమును సూచిస్తున్నప్పటికిని" అది పౌలు అదివరకే తెలియజెప్పిన విషయానికి ఒక అదనపు ఆలంబనమైయున్నది.[18] మన జీవితాల్లో కోపము హఠాత్తుగా కంపించవచ్చును, కానీ ఆ సమయంలో మనము ఏంచేస్తామో ఏంచెప్పుతామో వాటి గూర్చి జాగ్రత్తపరులమైయుండి – ఆ తరువాత ఆ

కోపమును జయించవలెను.

**వచనము 27. అపవాదికి చోటియ్యకుడి** అను మాటలు అదివరకే జరుగుచున్న చర్య యొక్క కొనసాగింపును నిషేధిస్తున్నాయి. "అపవాది వాని చర్యను చేపట్టు అవకాశమిచ్చుటను ఆపుజేయండని" పౌలు చెప్పుచుండెను.[19] తప్పుడు సమయము, సందర్భములో ప్రయోగింపబడు కోపము అపవాది మన జీవితములలోనికి ప్రవేశించుటకు అవకాశమిస్తుంది గనుక పాపము చేయుటకు తావిస్తుంది. వాడొక వాస్తవమైన ఆధ్యాత్మిక శక్తియై యున్నాడని పౌలు "అపవాది"ని, సాతానును (ప్రకటన 12:9) గుర్తించాడు. 2:2లో పేరు చెప్పబడనప్పటికిని, "వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని" అని పేర్కొనబడిన సందర్భములో ప్రస్తావింపబడింది అపవాదియే. ఈ పత్రికలో అటుతరువాత, క్రైస్తవులు దురాత్మల సమూహముతో ఆధ్యాత్మిక సంగ్రామములో పోరాడవలసియున్న "అపవాది తంత్రములు" మరియు "దుష్టుని అగ్ని బాణముల" గూర్చి పౌలు వివరిస్తున్నాడు (6:10–17). అదుపులో లేని కోపము సాతానుకు అవకాశమిచ్చును; నవీకరింపబడిన మనస్సుతో నూతన స్వభావము కలిగి జీవించుటకు విరోధముగా పనిచేయుచు, పిలువబడిన పిలుపునకు తగినట్లు నడుచుకొనుటను వ్యతిరేకించును.

### "దొంగిలించుట మాని కష్టించి పనిచేయుము" (4:28)

**[28]దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను.**

**వచనము 28**. ఆ తరువాత, పౌలు దొంగతనము గూర్చి ప్రస్తావిస్తున్నాడు: **దొంగిలువాడు ఇకమీదట దొంగిలక**. దొంగతనము చేయుటను ధర్మశాస్త్రము నిషేధించింది (నిర్గమకాండము 20:15; లేవీయకాండము 19:11; ద్వితీయోపదేశకాండము 5:19), మరియు ఈ నిషేధము క్రొత్త నిబంధనలో పునరావృతమగుచున్నది (మార్కు 10:19; రోమీయులకు 13:9). ఈ నియమము ఎఫెస్సు పట్టణంలో నొక్కివక్కాణింపబడవలసిన అవసరత ఉండి యుండవచ్చును, అచ్చట దొంగతనము చేయుట కొద్దిగొప్పగా అంగీకరింపబడుచుండింది. ఈ క్రైస్తవులు ఒకప్పుడు దొంగలై యుండిరని కాదు, కానీ కొందరు దొంగతనము చేయుట యింకా కొనసాగుచుండిరి. ఇచ్చట వాడబడిన క్రియా పద రూపము నిరంతరాయంగా కొనసాగుచుండు చర్యను సూచిస్తుంది.[20] "దొంగతనము చేయుట ఆపండి!" అని పౌలు చెప్పుచుండెను.

కష్టపడి పనిచేయుట దొంగతనమునకు విరుగుడై యుండింది – **తన చేతులతో మంచి పని చేయుచు, కష్టపడవలెను**. ఆదాము ఏదెను తోటలో ఉంచబడినప్పుడు అతని పతనమునకు ముందు అతనికి పని అప్పజెప్పబడింది, "ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును" (ఆదికాండము 2:15). పతనమైన తరువాత, ఆదాము తన పనిని కొనసాగించవలసి యుండింది, అయితే ఇప్పుడు అతని పని ఇదివరకటి కంటె ఎంతో ఎక్కువ కష్టమైనదై ఉంటుంది (ఆదికాండము 3:17–19). పని చేయుట ధర్మశాస్త్రములోని పది ఆజ్ఞలలో ఒక భాగమై యుండింది, "ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు

చేయవలెనని" దేవుడు సెలవిచ్చాడు (నిర్గమకాండము 20:9). క్రొత్త నిబంధనలో ఈ నియమము గుర్తింపబడింది, గనుక ఏడవ దినమున "పని చేయుట" ద్వారా యేసు విశ్రాంతి దినమును ఉల్లఘించాడని నిందింపబడ్డాడు (మార్కు 2:23-28; 3:1-6 చూడుము). పౌలు, డేరాలు కుట్టు పనులు చేయుచు తన వ్యాపారమును కొనసాగించుట ద్వారా పౌలు తరచుగా తనను తాను పోషించుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 18:3). పౌలు తాను మాత్రమే పని చేయ లేదు, కానీ "ఎవడైనను పనిచేయ నొల్లని యెడల, వాడు భోజనము కూడా చేయకూడదని" చెప్పుచూ ఆయన ఇతరులకు సిఫారసు చేసాడు (2 థెస్సలొనీకయులకు 3:10; 1 కొరింథీయులకు 4:12; 1 థెస్సలొనీకయులకు 4:11, 12 చూడుము).

పౌలు పనిచేయుటకుగాను ఆయనకు రెండు విషయాలు ప్రోత్సాహకమిచ్చాయి. (1) పని ప్రయోజనకరమైనదై యున్నది. ఒకడు తనను తాను పోషించుకొనుటకు తనకవసరమైన వాటి నిమిత్తము నిర్మాణాత్మకమైన పనులు చేయుట మంచిది. పని సమాజమునకు వస్తువులు మరియు సేవలు సమకూర్చును గనుక అది సమాజమునకు విలువైనదై యున్నది. ప్రజలు పనుల్లో నిమగ్నమై యుండి ఉత్పాదకమైన పనులు చేయుట ద్వారా ఆనందానుభూతి చెందుచున్నారు. పనులనుబట్టి ప్రజలు గౌరవింపబడుదురు. (2) పని చేయడము ద్వారా **అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగుచున్నది**. ఈ విధానము మొదటి శతాబ్దము నాటి సంఘములో అభ్యసింపబడింది. ఉదాహరణ, యెరూషలేము సంఘములోని సభ్యులు వారి మధ్య అక్కరగలవాడొకడును లేకుండునట్లు వారు ఒకరితో నొకరు పంచుకొన్నారు (అపొస్తలుల కార్యములు 2:45; 4:34). యూదయలో కరువు కలిగినప్పుడు, ఐరోపా మరియు ఆసియా మైనరు ప్రదేశములలో నుండి సంఘములు అవసరములో నుండిన తోటి సహోదరుల కొరకు సహాయక సరఫరాలు పంపించారు (అపొస్తలుల కార్యములు 11:29, 30; రోమీయులకు 15:26; 2 కొరింథీయులకు 8; 9). వారు "పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచుండవలెనని" పౌలు రోమా పట్టణంలోని హెచ్చరించాడు (రోమీయులకు 12:13).

> నైతిక నియమమునకు సంబంధించిన ఈ వాక్యము [4:28] మొత్తంగా తీసికొనబడినప్పుడు, ప్రాచీన స్వభావమును వదలుకొని నవీన స్వభావమును ధరించుకొనవలసినదను పిలుపు సందర్భములో కలుగుచున్న సమగ్రమైన మార్పును అది ఉదాహరణంగా చిత్రీకరించుచున్నది. దొంగ పరోపకారబుద్ధిగలవాడు కావలసియున్నది, ఏలయనగా ప్రాచీన స్వభావము యొక్క విధానము ప్రకారము తీసికొనబడుచుండిన న్యాయసమ్మతముకాని వాటి స్థానంలో ఇప్పుడు నూతన స్వభావమును ధరించుకొనుట ద్వారా ధారాళముగా దానము చేయబడుచున్నవి సమకూరుచున్నవి.[21]

### "ఆరోగ్యకరముకాని మాటలను మాని ఆధ్యాత్మిక వికాసమువైపు తిరగండి" (4:29)

**[29]వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి.**

**వచనము 29.** నూతన స్వభావము దాని క్రైస్తవ సంభాషణలో సహితము ప్రదర్శింపబడవలెను. తప్పుడు మాటలు శరీరము (సంఘము)లోని ఐక్యమును

మరియు పౌలు అంతకు మునపు ఇదే అధ్యాయంలో చెప్పుచుండినట్లు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుటను విచ్ఛిన్నము చేయును. ఇదివరకటి రెండు మందలింపులలో, వాటి వెనువెంట ఒక ప్రోత్సాహక ఉపవాక్యముండిన రెండు ఘోషలు పౌలు ప్రకటించాడు. 29వ వచనము, ఆయన ఆరోగ్యకరముకాని మాటలు నిషేధిస్తూ అనుకూల వచనమును ప్రోత్సాహించిన అదే నమూనాను అనుసరించుచున్నది. పరిశుద్ధాత్మ దుఖపరచబడకుండునట్లు (4:30) క్రైస్తవులు ఆధ్యాత్మిక వికాసమును కలిగించు మాటలను మాత్రమే ప్రయోగించుటకు ప్రయత్నము చేయవలెను. **దుర్భాష** అని అర్థమిచ్చుచున్న పదము (*sapros*), అక్షరాలా "*పాడుబడ్డ* మరియు ఉపయోగించుటకు పనికిరాని ... *వ్యర్థమైన*" అను భావమునిచ్చుచున్నది.[22] అది "మంచి"తో (అనుకూలమైన) పోల్చబడుచు, *"లాభసాటికానిది, ఎవరికిని ప్రయోజనకరమైనది కాని దానిని"* సూచించుచున్నది.[23]

ఐక్యమును భ్రష్టముచేయుచు ఇతరులను విచ్ఛిన్నముచేయు మాటలకు బదులుగా, వారు **క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనములనే పలుకవలెనని** ఎఫెసీయులు ప్రోత్సాహింపబడిరి. సంఘములోని ప్రతి ఒక్క సభ్యుడు సంఘములో క్షేమాభివృద్ధి కలుగజేయుటకు తన వంతు పాత్ర వహించుచుండవలెను (4:11, 12, 16). సభ్యులు ఏమై యుండవలెనో అదే అయియుంటూ, వారు ఎలా ప్రవర్తించవలెనో అదే విధంగా ప్రవర్తించునట్లు వారిని ప్రోత్సాహించు మాటలు మాటలాడుట సంఘములో క్షేమాభివృద్ధి కలుగజేయుటకు ఒక విధానమై యుండింది. ఇటువంటి మాటలు **వాటిని వినువారికి ఎల్లప్పుడు మేలు కలుగజేయును.** "మేలు కలుగజేయుట" అనగా మరొకరికి "ఒక ప్రయోజనమును చేకూర్చు" మాటలనే మాటలాడుటయై యున్నది[24] పౌలు 4:1–32లో తన దృష్టిని కేంద్రీకరించిన విషయము, పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుట మరియు నూతన పురుషుని మార్పునొందిన మనస్సు, క్రైస్తవుడు తన జీవితములో పలుకుచుండు మాటలు మరియు చేయుచుండు చేతల ద్వారా ప్రదర్శింపబడును.

### "పరిశుద్ధాత్మను దుఃఖపరచుటకు బదులుగా ఆయనకు సంతోషము కలిగించుడి" (4:30)

**30దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు.**

**వచనము 30.** ఈ వ్యతిరేకార్థకమైన వర్తమాన విధివాచకము యొక్క అర్థము ఏమనగా, సంక్షిప్తంగా, "ఇంతకు క్రితమే నిషేధింపబడిన పనులను చేయుచునే యుండుట ద్వారా దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచుట ఆపండి." దేవుని వాక్యము పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా తెలియపరచబడింది (1 కొరింథీయులకు 2:13; 2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:19–21 చూడుము). వాక్యమునకు లోబడకపోవుట, పరిశుద్ధాత్మను ఎదిరించుటయే ఔతుంది (అపొస్తలుల కార్యములు 7:51). పరిశుద్ధాత్మను ఎదిరించుట, **పరిశుద్ధాత్మను దుఃఖపరచుటయే**. పట్టువిడువక పరిశుద్ధాత్మను దుఃఖపరచుట, పరిశుద్ధాత్మను "ఆర్పివేయుట" ఔతుంది (1 థెస్సలొనీకయులకు 5:19 చూడుము). పరిశుద్ధాత్మ విశ్వాసులు ఐక్యమై యుండవలెననియే పరిశుద్ధాత్మ (4:1–3), గనుక సంఘ ఐక్యమును భంగము చేయునదేదైనను – ఈ సందర్భములో, తప్పుడు మాటలు మరియు చేతలు –

పరిశుద్ధాత్మను దు:ఖపరచును. "దుఃఖపరచుట" (*lupeō*) అనగా "తీవ్రమైన మానసిక లేదా భావోద్రేక బాధను కలుగజేయుట" అని అర్థము[25] మరియు అది యెషయా 63:10ని స్మరణకు తెచ్చుచున్న విషయమై యున్నది, అచ్చట ప్రవక్తయైన యెషయా ఇశ్రాయేలీయుల తిరుగుబాటుతనము గూర్చి చెప్పుచూ వారు, "ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేసిరి" అని పలుకుచున్నాడు.

పరిశుద్ధాత్మను దుఃఖపరచకుండుటకు ఒక ప్రోత్సాహకముగా, **విమోచన దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడితిరని** పౌలు పలికాడు. ఎఫెసీయులు క్రీస్తులోనికి ప్రవేశించినప్పుడు వారు విమోచింపబడిరనియు (1:7) అంతిమ విమోచన దినము వరకు పరిశుద్ధాత్మ చేత ముద్రింపబడిరనియు (1:13, 14) పౌలు అదివరకు ధృవీకరించాడు. పరిశుద్ధాత్మ చేత ముద్రింపబడుట, యుగాంతమందు క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు పొందబడనై యుండిన సంపూర్ణ స్వాస్థ్యము యొక్క ఒక వాగ్దానమై యుండింది. క్రైస్తవులు వర్తమాన కాలమునకు దేవుని పరిశుద్ధ లక్షణము చేత ముద్రింపబడి, మహిమాన్వితమైన భవిష్యత్తు గూర్చిన హామీ కలిగియుండిరి. బాప్తిస్మము పొందు సమయంలో పరిశుద్ధాత్మ ప్రసాదింపబడుట (అపొస్తలుల కార్యములు 2:38 చూడుము), వారు దేవునితో కూడ నివాసముండు నిత్య నివాసమునకు హామీగా పరిశుద్ధాత్మను పంపుటతో కూడా వచ్చియున్నదని పౌలు నొక్కివక్కాణించుచుండెను. కాబట్టి, వారి వర్తమానకాల జీవితములోని మాటలు మరియు చేతలు పరిశుద్ధాత్మకు ఆనందము కలుగజేయుచుండవలెనే కానీ దుఃఖపరచకూడదు.

### "ద్వేషము మాని కరుణహృదయులగుడి" (4:31, 32)

**31సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. 32ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించినప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.**

**వచనములు 31, 32.** 4:1-32లోని చర్చను పౌలు ఇప్పుడు ఒక అంతిమ నిషేధము మరియు హెచ్చరికతో ముగించుచున్నాడు. ఈ ఆదేశములు నవీకరింపబడిన మనస్సు మరియు నూతన స్వభావముతో సామరస్యముగలవైయున్నవి. ఆరు నిర్దిష్టమైన దుర్గుణములకు ఆమడ దూరముండవలసిన అవసరమున్నది.

1. **ద్వేషము** (pikria) "గతమును గూర్చిన అనంగీకారమునకు ఆశ్రయమిచ్చు హృదయము యొక్క కఠినత్వము" గూర్చి తెలియజెప్పుచున్నది.
2. **క్రోధము** (thumos) "క్రోధావేశం విస్ఫోటకమగుటను" సూచిస్తుంది.
3. **కోపము** (orgē), 26వ వచనంలో ఉపయోగింపబడిన అదే పదమై యుండి, "అదే పనిగా వైరభాగముగల అనుభూతిని" సూచించుచున్నది.
4. **అల్లరి** (kraugē) "కోపము యొక్క బాహ్య వ్యక్తీకరణమై" యున్నది, ఉదాహరణ గట్టిగా కేకలువేయుట.
5. **దూషణ** (blasphēmia) అనగా చీవాట్లుపెట్టు మాటలు పలుకుట.
6. **దుష్టత్వము** (kakia) అనగా, ఇతరులకు హాని చేయుటకు తలపెట్టబడిన

ఎటువంటి మాటలు లేదా క్రియయైనను అని అర్థము.[26]

ఈ దుర్గుణములు నూతనపరచబడిన స్వభావమునకు చెందినవి కావు గనుక అవి **విసర్జింపబడవలెను**, మరియు ఇది ఏదో ఒకటి వెంటనే చేపట్టబడవలెనని కోరుచున్న *airō* యొక్క విధివాచక రూపమైయున్నది. ఈ సందర్భములో, ఎఫెసీయులు పేర్కొనబడిన దుర్గుణములను "ఎత్తుటకు, లేవదీయుటకు ... తొలగించుటకు ... విసర్జించుటకు" వెంటనే మొదలుపెట్టవలసి యుండింది.[27]

విసర్జింపబడవలసి యుండిన దుర్గుణముల స్థానములో, మూడు సద్గుణములు వారి జీవితాల్లోనికి అన్వయించుకొనబడవలసి యుండింది. ఈ సద్గుణములు, ఒక సామరస్యపూర్వకమైన సమాజమును నిర్మించుటకు సహాయముచేయునవి, సమాజమును సర్వనాశనము చేయు దుర్గుణములకు పూర్తిగా భిన్నమైనవై యుండినవి. **దయగలిగి యుండుడి** అనునది వర్తమాన కాల విధివాచకమై యుండి, నిరంతరాయంగా కొనసాగవలసి యుండిన చర్యయైయున్నది. "దయ" అను మాట chrēstos యొక్క అనువాదమై యుండి అవతలి వ్యక్తి తన కృతజ్ఞతను కనుపరచకపోయినప్పటికిని, "మంచితనము, మృదుత్వము, ధార్మిక బుద్ధి" కలిసియున్న పదమై యున్నది.[28] **కరుణాహృదయులై** (*eusplanchnos*) అను మాట "కనికరముగల" అని అర్థమిచ్చు అదే మాటయైయున్నది.[29] Eusplanchnos అక్షరార్థము, "ఆరోగ్యవంతమైన ఆంత్రములు."[30] అనగా (*splanchnon*) ఉదరము లోపలి అంతర్భాగములు అని అర్థము. తరచుగా ఈ పదము "హృదయము" అని అనువదింపబడుతుంది ఎందుకనగా ఆంత్రములు భావోద్రేకములకు కేంద్రమని భావింపబడుచున్నది.[31] **ఒకరినొకరు క్షమించుట** దేవుని నుండి క్రీస్తు ద్వారా పొందబడిన క్షమాపణ చేత ప్రోత్సాహింపబడుతుంది. ఈ పత్రిక యొక్క తొలి సగభాగములో, ఎఫెసీయులు పొందిన ఈ క్షమాపణను పౌలు నొక్కివక్కాణించాడు. 4:1–32లో, పొందబడిన క్షమాపణ సంఘ సమాజములో నెలకొని యుండు సంబంధములలో ప్రదర్శింపబడవలెనని ఆయన ఉద్ఘాటించాడు (మత్తయి 6:14, 15 చూడుము).

4:17–32లో గల మందలింపులతో. ఎఫెసీ పత్రికలోని సత్యములను అన్వయించుట గూర్చిన మొదటి భాగమును పౌలు ముగించాడు. సంఘ సభ్యులు ఐక్యతగలవారుగాను చిత్తవృత్తి నూతనపరచబడినవారునై యుండుట ద్వారా వారు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనవలసి యుండిరి.

## అన్వయము

### వస్త్ర ధారణ, పునరుత్థాన తీరు (4:17–32)

యోహాను 11వ అధ్యాయంలో, లాజరు, యేసు ప్రేమించిన స్నేహితుడు, మరణించాడని మనము తెలుసుకొంటాము. విషయము తెలియజేయబడిన యేసు బేతనియకు చేరుకునే సమయానికి, లాజరు సమాధి చేయబడి నాలుగు రోజులు గడచిపోయాయి. సమాధి ద్వారమునకు అడ్డముగా ఉండిన రాయి తొలగింపబడవలెనని యేసు కోరినప్పుడు, "ప్రభువా, అతడు చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసనకొట్టునని" మార్త బదులు పలికింది (యోహాను 11:39). అయినప్పటికిని యేసు ఆ రాయి తొలగింపబడవలెనని

పట్టుపట్టినందు వలన అది తొలగింపబడింది. అప్పుడు యేసు, "లాజరూ, బయటికి రమ్మని" బిగ్గరగా చెప్పాడు (యోహాను 11:43). అప్పుడు "చనిపోయినవాడు కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై, వెలుపలికి వచ్చెను, అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. అంతట యేసు, 'మీద అతని కట్లు విప్పిపోనియ్యుడని' వారితో చెప్పెనని" గ్రంథ పాఠము మనకు తెలియజెప్పుచున్నది (యోహాను 11:44). లాజరు యిక మరణము యొక్క పెత్తనం క్రింద ఉండలేదు, ఏలయనగా అతడు సజీవుడయ్యాడు. ప్రేత వస్త్రములను తీసివేసి ఇప్పుడు సజీవుడైయున్న ఒక మానవుడు ధరించు వస్త్రములను ధరించుకొనుట అతడు చేయాల్సివుండిన మొట్టమొదటి పనై యుండింది.

సాదృశ్యరూపంలో, పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో బోధించుచుండిన విషయం కూడా అదే. 2వ అధ్యాయం ప్రకారం, ఎఫెసీయులు దేవుని యెదుట వారి పాపములలో చచ్చినవారై యుండిరి, కానీ ఆయన వారిని లేపి వారికి నూతన జీవమును ధరించుకొంటాడు? పౌలు ఈ విషయాన్ని చర్చిస్తూ, మూడు విభాగాల్లో తెలియజెప్పాడు.

(1) *మునుపటి అవినీతి* (4:17–19).

> కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి (ఎఫెసీయులకు 4:17–19).

మనము "అమెరికా దేశస్థులు," "ఐరోపా దేశస్థులు," లేక మరి వేరే ఏదైన ఒక పదమును "అన్యజనులు" అను పదమునకు ప్రత్యామ్నాయముగా చెప్పుకొనుచు పౌలు వ్రాయుచున్న ఈ పేరాగ్రాపు ఈ ఉదయకాలమే రచింపబడిందని నమ్మవచ్చును. అది నేడున్న నానావిధ సమాజముల గూర్చి కళ్లకు కట్టినట్లున్న ఒక వర్ణనయై యున్నది.

పౌలు యేసును ఎరుగనివారి ఆలోచనా ప్రక్రియను వర్ణించాడు: వారి ఆలోచలన్నీ నిరర్థకమే, వారి గ్రహింపు సామర్థ్యములో వారు అంధులై యున్నారు: తత్ఫలితంగా, వారు అజ్ఞానులై యున్నారు. వారు శూన్యమైన మనస్సులుగలవారు, అంధకారమయమైన అవగాహనగలవారు, మరియు అంతర్యములో అజ్ఞానులునై యున్నారు. గందరగోళముతో కూడియున్న మనస్సు యెక్క ఫలితము, గందరగోళముతో కూడియున్న జీవితమే ఔతుంది. వారు బండబారినవారౌతారు, విచ్చలవిడిగా విహరించువారౌతారు, గనుక సంతృప్తిపరచబడలేనంగా కామోద్రేకులౌతారు.

4:17–19లోని కీలకమైన పదము "కఠినత్వము." కఠిన హృదయులైనవారు అజ్ఞానముతో నిండియుందురు. దేవుని సత్యములను నేర్చుకొనుటకు వారు తృణీకరిస్తారు. వారి అజ్ఞానము వలన వారు తమ చర్యలలో గల నిజమైన ప్రాముఖ్యతను గ్రహించలేని అసమర్థత పాలౌదురు. పాలరాయి కంటె గట్టిదై యుండిన రాయి అనునది "కఠినత్వము"ను వర్ణించుటకు పౌలు ప్రయోగించుచున్న పదము యొక్క అసలు అర్థమై యున్నది. ఈ పదము అటుతరువాత ఒకడు వాని కీళ్లను వంచలేకుండునట్లు చేయుచుండు కీళ్లలో (మష్టు వలె) పేరుకొని గట్టిపడిన పొరలను వర్ణించుటకు వైద్యుల చేత అనుకూలం చేసుకొనబడింది.

విరిగిన ఎముక బాగున్నప్పుడు విరిగిన రెండు ముక్కల మధ్య పేరుకొని ఎముకవలె గట్టిబడు దానిని – ఇది ఎముక కంటెను గట్టిగా ఉంటుంది – వర్ణించు సందర్భములో కూడ ఈ పదము వాడబడింది. చివరగా, స్పర్శ కోల్పోబడిన, మొద్దుబారిన సందర్భములో కూడ ఈ పదము అన్వయింపబడింది. స్పర్శ ఏమాత్రమును లేకుండునంతగా గట్టిబడిన, శిలగా మారిన, మొద్దుబారిన పరిస్థితిని ఇది వర్ణించుచున్నది.

పౌలు బోధ ప్రకారము, ఇది దేవునికి వేరుగా నుండు వాని పరిస్థితై యున్నది. పాపము వాని హృదయమును శిలగా మార్చివేస్తుంది, గనుక వాడు అసలైన విలువల విషయంలో అనుభూతి రహితమైనవాడగును. వాడు సత్యమును గూర్చిన మానసిక పరిధికి బాహ్యమైన ప్రమాణమును పక్కనబెట్టేసి తప్పొప్పుల గూర్చి తన సొంత అసత్య ప్రమాణమును స్థాపించుకొంటాడు. తత్ఫలితంగా అవినీతి యొక్క దురహంకార ప్రదర్శనను అవలంబించు జీవిత విధానం నెలకొంటుంది, అది వాని దృష్టిలో మామూలు దైనందిన జీవిత నమూనాయే అన్నట్లుంటుంది. సిగ్గు కోల్పోబడింది, మర్యాద మర్చిపోబడింది. ఇటువంటి పరిస్థితిలో, ఒకడు తన సొంత కోరికల దయాదాక్షిణ్యముల గుప్పిట్లో ఉంటాడు; వాని సొంత కోరికలు సంతృప్తిపరచబడినంత వరకు, వాడు ఎవరి జీవితమునకు హాని కలుగజేస్తున్నాడో లేదా ఎవరి అమాయకత్వమును నాశనము చేయుచున్నాడోయని ఏమాత్రమును పట్టించుకొనడు.

మనము యేసును కలుసుకొనక ముందు, పూర్వ అవినీతిలో చిక్కుకొని యుంటిమి, మన ఆలోచనలు గందరగోళమయ్యాయి. మనలో కొందరము అబద్ధములాడాము లేదా మోసం చేసాము లేదా దొంగతనం చేసాము. అనేకలు నమ్మరానివారై యుండిరి, ఇతరుల గూర్చి గుసగుసలాడుచుండిరి. మనము బహుశా ఇతరులను మన స్వప్రయోజనం కొరకు అనుకూలించుకొని సొంత ప్రగతి మెట్ల పైకెక్కుటకు ప్రయత్నించి యుండవచ్చును. అయితే ఇప్పుడదంతా మారిపోయింది.

(2) *నూతన సృష్టి* (4:20–24). క్రీస్తునందుండుట వలన ఆధ్యాత్మికముగా నూతనపరచబడుట ద్వారా, మనము ప్రేత వస్త్రములను తీసివేసుకొని పురుత్థాన జీవిత విధానమును ప్రదర్శించు వస్త్రములను ధరించుచున్నాము. ఈ ప్రక్రియలో ఉన్న వారిని నాలుగు గుణగణముల ద్వారా గుర్తుపట్టవచ్చును.

ఇంత వరకు మన జీవితంలో ఆత్మాభిమానమే కేంద్రమై యుండగా ఇప్పుడు అదే జీవితమునకు క్రీస్తే కేంద్రమై యుంటాడు (4:20). క్రీస్తును ఎరుగుట అనగానేమి? అనగా, ఆయనను మరియు ఆయన అయియున్న సమస్తమును అంగీకరించుట. ఇకమీదట మనము మన వ్యక్తిగత వెర్రి కోరికల వెంటబడి వాటిని తరుమము. దానికి బదులుగా, మనము యేసును అంతకంతకు ఎక్కువగా ఎరుగుచుందుము – ఆయన కోరికలేమై యున్నవి, ఆయన ఏ యే విషయాలను ప్రేమిస్తాడు, ఆయన ఆశిస్తున్నదేమిటి మొదలగువాటిని తెలుసుకొనుచుందుము. సొంత జీవితమునకు కేంద్రము ఇక స్వయం కాదు, కానీ క్రీస్తే.

ఇంకా, మనము అజ్ఞానమును సత్యముతో నింపుకొందుము (4:21). మనము యేసును ఎరిగియున్నట్లయితే, సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:31, 32), యేసు యూదులతో, “మీరు నా వాక్యమందు నిలిచినవారైతే … సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని” చెప్పాడు. సత్యము మనము అవినీతి నుంచి తప్పించుకొనగల మార్గమై యున్నది. మనము లౌకిక విధానమును

అది ఉన్నది ఉన్నట్టుగా చూడగలుగునట్లు మరియు సరైన తీర్మానములు తీసుకొనగలుగునట్లు సత్యము మనకు సహాయము చేయును. యేసే సత్యము; ఆయనను ఎరుగుట మనము సరైన విధంగా జీవించుటకు అవసరమైన కదిలింపశక్యముకాని, మార్పుచెందని జీవిత ప్రమాణమును కనుగొనుటయై యున్నది.

మనము సిగ్గులేనితనమును వదిలిపెట్టి పవిత్రతలోనికి ప్రవేశిస్తాము (4:22). ఇంతకు మునుపు, పాపము పట్ల మొద్దుబారినవారమై యుంటిమి. అయితే ఇప్పుడు యేసులో పాపము పట్ల అత్యంత సూక్ష్మమైన ఇంద్రియ జ్ఞానముగలవారయ్యాము గనుక ఎటువంటి పరిస్థితులెదురైనా పాపము నుండి ప్రక్కకు తొలగిపోదుము. నూతన సృష్టియైన వానికి వాని జీవిత పవిత్రత ప్రధాన తాపత్రయమగును.

పాపము గూర్చి మనకున్న మెలకువను మరియు పవిత్రముగా నుండవలెనను ప్రోత్సాహకమును కోల్పోవుట సాధ్యమే. మనము యేసును ఎరుగక మునుపు మనకు గురుతులుగా ఉండిన అవే స్థలములకు పలుమార్లు వెళ్లుచున్నట్లయితే, అదే ప్రజలతో గడియ గడియకు సహవాసము చేసినట్లయితే, అవే కార్యకలాపములలో పాల్గొనుచున్నట్లయితే, పాపము పట్ల మనకుండు సున్నితత్వమును మనము కోల్పోవుదుము. అదే పని జరిగినట్లయితే, మనము నీతిమంతులమై యుండవలెనను ప్రోత్సాహకమును సహితము పోగొట్టుకొందుము.

పాపము యెడల మనము భయభీతులమై యుండవలెనని దేవుడు కోరుచున్నాడు. మన పూర్వ జీవిత విధానము విషయమై మనము సిగ్గుపడుచున్నవారమై యుండవలెను. మనము ఎంతసేపూ పాపిష్ఠియైన విషయముల చుట్టూరనే తిరుగుచు ఉన్నట్లయితే, మనము క్రీస్తునందు జీవించవలెనని పిలువబడిన జీవితము జీవించునట్లు మనలను పురికొల్పుటకు దేవుడు మనకనుగ్రహించిన ప్రేరణ శక్తిని కోల్పోదుము.

ఇకమీదట మనకు కరుడుగట్టిన మనస్సులుండవు; వాటి స్థానంలోనే నూతనపరచబడిన మనస్సులుంటాయి (4:23). మార్పునొందిన మనస్సుతో మార్పునొందిన జీవితం మొదలౌతుంది. మనము క్రొత్తగా ప్రవర్తించాలంటే, మొదటి మనము మరో విధంగా ఆలోచించాలి. “మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు, మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడని” పౌలు రోమా పట్టణంలోని క్రైస్తవులతో అన్నాడు (రోమీయులకు 12:2).

మనము మన మనస్సులను ఎలా రూపాంతరము చెందిస్తాము? దైవభక్తిగల ఆలోచనలు ఆలోచించడానికి మొదలుపెట్టుటకు అవసరమగు సామర్థ్యము తెలివి ద్వారా కలుగును. కొలొస్సయులకు 3:9, 10లో, “... జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారని” పౌలు రచించాడు.

మనము భావోద్రేకము ద్వారా కాదు, కానీ జ్ఞానము ద్వారా మనకు పున:రుజ్జీవశక్తి కలిగింపబడినవారము, ఉత్తేజితులము, మరియు ఉత్పాదకమైన క్రైస్తవులమౌదుము. జ్ఞానము దేవుని వాక్యము ద్వారా కలుగుతుంది మన మనస్సులు ఆయన వాక్యముతో సంపూర్ణముగా ముంచెత్తబడినవారమై యుండునట్లు చేసికొనుట ద్వారా, మనము దైవ భక్తిగల ఆలోచనలు

ఆలోచించుటకు ఆరంభిస్తాము. ఇది మన జీవిత విధానమును ప్రభావితము చేస్తుంది. అప్పుడు మనము "నీతియు యథార్థమైన భక్తియుగలవారమై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొందుము" (4:24).

(3) *ప్రస్తుత ప్రవర్తన* (4:25-29). మనము మన ఆధ్యాత్మిక ప్రేత వస్త్రములను వదిలించుకొని యథార్థమైన నీతి మరియు పరిశుద్ధతయను నూతన వస్త్రములను ధరింపవలసి యున్నట్లయితే, ఆచరణాత్మకంగా దీని అర్థమేమై యుంటుంది? మనము నూతనపరచబడు నిమిత్తము యేసు వైపు చూచినప్పుడు మన ప్రవర్తన ఎలా మారిపోతుందోయని చెప్పుటకు పౌలు గూర్చిన ఉదాహరణములిచ్చాడు.

వంచన స్థానాన్ని సత్యసంధత తీసుకొంటుంది (4:25). ప్రజలు వారు కోరుకున్నది పొందునట్లు అబద్ధమాడుటకు శోధింపబడుదురు, కానీ మనము యిక మీదట అబద్ధములాడకూడదు. క్రైస్తవులమైన మన జీవితములలో అబద్ధమునకు చోటుండకూడదు. అబద్ధములాడకూడదని పౌలు చెప్పుచుండినప్పుడు ఆ మాటలో ఆయన సకల విధాలైన అబద్ధములను, సత్యమును వక్రీకరించుట, అతిశయోక్తులు పలుకుట, పాఠశాలలోగాని లేదా వ్యాపారంలోగాని మోసము చేయుట, ఇచ్చిన మాటను నిలబెట్టుకొనకుండుట, నెపములు చెప్పుట, మరియు మన పని లేదా ఉత్పత్తుల గూర్చిన తప్పుడు సమాచారమును అందించుట మొదలగువాటిని జోడించాడు.

సత్యము పలుకుటయే అబద్ధములు చెప్పకుండుటకు మంచి మార్గమై యున్నది. మనమెక్కడ ఉన్నప్పటికిని, సత్యమే పలుకవలెను. ఇంకా, మనము ప్రేమ కలిగి సత్యము పలుకుచుండవలెను (4:15). అది ఏ విషయమైనా, మనము ఏమి మాటలాడుచున్నామన్నది మాత్రమే కాదు, కానీ ఎలా మాటలాడుచున్నామన్నది కూడ ముఖ్యమే, మనలను నూతన సృష్టిగా గుర్తించేది ఇదే. మనము మాటలాడు సత్యము మనము మాటలాడు వారి యెడల మనము కలిగియుండు ప్రేమ చేత ప్రేరేపింపబడినదై యుండవలెను.

మనము సత్యసంబంధత్వముగలవారమై యుండుటకు మనకున్న ఇతర ప్రోత్సాహకమేమిటి? "మనము ఒకరికొకరము అవయవములమైయున్నాము." మన మెదడు మన నోరు ఎక్కడున్నదోయను విషయం గూర్చి మన చేతులకు అబద్ధము చెప్పినట్లయితే, మనమెంతటి కష్టాన్ని అనుభవిస్తామో కదా. తినుటకు చేయు ప్రయత్నము ఒక ప్రమాదమే ఔతుంది. దానిలోని ప్రతి అవయవము ఇతరమైన ప్రతి అవయవముతో కూడ సత్యసంధత్వములో ఉంటే తప్ప ఒక శరీరము సరైన రీతిలో పనిచేయజాలదు.

అధీనములో లేని భావోద్రేకములు ఇప్పుడు అధీనములోనికి వచ్చును (4:26, 27). కోపము దేవుడు పెట్టిన ఒక భావోద్రేకమై యున్నందు వలన, కోపమే తప్పు కాదు. ఆ యా సందర్భములలో యేసు సహితము కోపపడ్డాడు (మార్కు 3:5 చూడుము). తరచుగా మనకు కోపము వచ్చినప్పుడు అది మనతో చేయించే తప్పు ఔతుంది.

కుటుంబ కలహాలు, చంపుకొనుట, మరియు ఇతర దౌర్జన్యకాండల గూర్చి వార్తాపత్రికలు మనకు తెలియజెప్పుచుండును. భావావేశలతో కూడిన ఆగ్రహము అదుపు తప్పిపోవుతుంది.

మనము ఆ విధంగా ప్రవర్తించకూడదని పౌలు చెప్పాడు. కోపము వచ్చినప్పుడు కూడా, మనము పాపము చేయకూడదు. మనము మన భావోద్రేకములను అదుపులో

ఉంచుకొనుచుండవలెను. మనకు ఎవరైనా కోపము పుటించినట్లయితే, ప్రశాంతంగా, అదే రోజు దానిని పరిష్కరించుకొనవలెను, మనము కోపమును దాచుకొని యుంచుకొనజాలము లేదా ఎన్ని రోజులు గడిచినా దానినే పట్టుకొని వ్రేలాడుచుండకూడదు. అలా చేసినట్లయితే, మనము తప్పుడు మార్గములో పయనించుచున్నవారమౌదుము. దానికి బదులుగా, మనకు ఎవరి విషయంలోనైనా కోపము వచ్చినప్పుడు, ఆ సహోదరి లేక సహోదరుని యొద్దకు వెళ్లి చిరాకునకు కారణమైన విషయాన్ని ప్రేమతో సరిచేసుకొనవలెను. ఈ పని చేయనట్లయితే, మన జీవితములో వాడు తన కాలు మోపునట్లు అపవాదికి చోటిస్తూ మంచి ఆధారాన్ని కల్పిస్తున్నామని అర్థం. కొద్ది కాలంలోనే వాడు మనలను కోపం చేత నాశనము చేయగలడు.

దొంగతనము స్థానంలోనికి శ్రద్ధాళు చేరుకొంటుంది (4:28). పౌలు దొంగతనం గూర్చి సాధారణంగా మాటలాడాడు, కానీ మనము కొన్ని విషయాలను నిర్దిష్టముగా చెప్పుకొనవచ్చును. ఉదాహరణ క్రైస్తవుడు ఏదైనా ఒక మోటరు వాహనమును లేదా అంగట్లో చేతికందినన్ని ద్రాక్ష పండ్లు దొంగిలించకూడదు. క్రీస్తు శరీరములోని సభ్యులముగా, తప్పుడు నివేదికలను తయారుచేయకూడదు లేదా అప్పులు తీర్చకుండా ఉండకూడదు. ఏదైన ఒక వస్తువును కొనుగోలు చేసినప్పుడు మనకు తిరిగి రావలసిన చిల్లర డబ్బుల కంటె ఎక్కువ ఆశించకూడదు, ఒకవేళ ఎక్కువ డబ్బు మనకు తిరిగి ఇవ్వబడినట్లయితే, పొరపాటును సరిచేయవలెను. అది చట్ట విరుద్ధంగా సంపాదించిన ఆస్తిని గూర్చిన ప్రశ్నయైనా లేక పట్టించుకొనవలసిన పనిలేదని అనుకొను దొంగతనమైనా, దీనికి పౌలు చెప్పుచున్న జవాబు ఒక్కటే: “దొంగతనము చేయవద్దు.”

అవినీతిమయమైన మాటల స్థానమును నీతియుక్తమైన మాటలు ఆక్రమించును (4:29). నూతన సృష్టిగా, మనము మన సంభాషణలను సహితము మార్చుకొనవలెను. మన నోళ్లను క్షేమాభివృద్ధికరమైన మాటలతో ప్రోక్షించుకొనుట, అవినీతితో కూడిన ప్రాచీన అభ్యాసములను మనము ఇచ్చటినుంచి వదలుకొన్నామని లోకమునకు తెలియజేయగల అత్యంత వెగవంతమైన మార్గమై యున్నది. పౌలు, “ఆరోగ్యవంతముకాని [అక్షరాలా, “కుళ్లిపోయిన”] సంభాషణలు మీ నోట రానీయవద్దని” చెప్పుచుండెను. శాపగ్రస్తమైన మాటలు, గుసగుసలు, దూషణలు, మరియు అనుచితమైన మరియు అల్లరితో కూడిన హాస్యోక్తులైనను మన నోట రాకూడదు. మన నోళ్లను ఉపయోగించు ప్రతి విధమైన వ్యతిరేకార్థక విధానమును తొలగించుకొని, ఇతరులను ప్రోత్సాహిస్తూ వారికి క్షేమాభివృద్ధిని కలుగుజేయు నీతియుక్తమైన సంభాషణలు మాటలాడవలెను – అవి క్రీస్తును ప్రతిబింబించుచున్నవై యుండవలెను.

*ముగింపు.* ఎఫెసీయులకు 4:30, “దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచనదినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడి యున్నారని” సెలవిచ్చుచున్నది. మనము తిరిగి జన్మించిన దినాన, మనము ఆయన వారమని తెలియజెప్పు సంకేతముగా దేవుడు మనకొక ముద్రవేసాడు: పరిశుద్ధాత్మ (1:13, 14 చూడుము). ఆయన మనలో నివసించుచున్నాడు, గనుక మనము ఆయనకు ఆనందమైనా కలిగించగలము లేదా ఆశాభంగమైనా కలిగించగలము. మనము ఆయనను దుఃఖపరచుట లేదని ఎలా ధృవీకరించుకొనగలము? “సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి,

దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకని నొకడు క్షమించుడి" (4:31, 32).

మనము విమోచింపబడని వారి వైఖరులు మరియు చేష్టలను ప్రదర్శించినప్పుడు, మనలను ఉన్నతమైన జీవిత విధానమునకు పిలిచిన పరిశుద్ధాత్మకు దుఃఖము కలుగజేయుదుము. ఆధ్యాత్మికముగా మరణించినామని తెలియజెప్పు ప్రేత వస్త్రములను, మనము సజీవులమని తెలియజెప్పు నీతివంతమైన వస్త్రములతో మార్పిడి చేసికొనినప్పుడు, మనము సముచితముగా ధరించుకొనియున్నామని అర్థము, అదే పునరుత్థాన తీరును ప్రదర్శించు వస్త్రధారణ. పరిశుద్ధాత్మకు, మనకు క్రీస్తునందు నూతన జీవము నొసగిన వానికి ఆనందము కలుగజేయును.

క్రిస్ బుల్లార్డ్

---

సూచనలు

[1]Andrew T. Lincoln, *Ephesians*, Word Biblical Commentary, vol. 42 (Dallas: Word Books, 1990), 277. [2]Spiros Zodhiates, ed., *The Complete Word Study New Testament,* 2d ed. (Chattanooga, Tenn.: AMG Publishers, 1991), 953–54. [3]S. D. F. Salmond, "The Epistle to the Ephesians," in *The Expositor's Greek Testament,* ed. W. Robertson Nicoll (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1967), 3:340. [4]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 508. [5]Kenneth S. Wuest, *Wuest's Word Studies from the Greek New Testament for the English Reader: Ephesians and Colossians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 107. [6]Salmond, 340. [7]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph Henry Thayer (Edinburgh: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977), 169, 111. [8]Lincoln, 280. [9]Wuest, 109. [10]Lincoln, 284.

[11]Wuest, 110. [12]Ibid. [13]Zodhiates, 869, 866. [14]Ethelbert W. Bullinger, *A Critical Lexicon and Concordance to the English and Greek New Testament* (London: Samuel Bagster and Sons, n.d.; reprint, Grand Rapids, Mich.: Zondervan Publishing House, Regency Reference Library, 1975), 499. [15]Wuest, 111. [16]Salmond, 345. [17]Wuest, 112. [18]Lincoln, 302. [19] తీసుకొనబడినది Wuest, 114–15. [20]Zodhiates, 867 నుండి తీసుకొనబడినది.

[21]Lincoln, 304. [22]Salmond, 347. [23]Ibid. [24]Lincoln, 306. [25]Bauer, 604. [26]Lincoln, 308–9; Wuest, 117లో యీ నిర్వచనాలు యివ్వబడినవి. [27]Zodhiates, 882. [28]Bullinger, 431. [29]Wuest, 117. [30]Bauer, 413.

[31]Ibid., 938.